

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 12 జనవరి 2026    పేజీలు 8


## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

**- బిజెపి శ్రేణులకు ఎంపి అరుణ దిశానిర్దేశం**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లను గెలుచుకుని బిజెపి సత్తా చాటాలని పాలమూరు ఎంపి డి కే.అరుణ బిజెపి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్య యాదవ్ గెస్ట్ హౌస్‌లో జరిగిన పుర ఎన్ని కల సన్నాహక సమావేశం జిల్లా బిజెపిఅధ్యక్షుడు సత్యయాదవ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ మ్మ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ఏడు పురపాలక సంఘాలలో కార్యకర్తలందరూ కలి సికట్టుగా పనిచేసి భార తీయ జనతా పార్టీ జెండా ఎగుర వేయాలని అన్నారు. అభ్యర్థులను వార్డు మెంబర్లుగా మున్సిపల్ చైర్మన్లగా గెలిపిస్తే అభివృద్ధికి అడుగులు వేసినట్టు ఉంటుందని అన్నారు. గతంలో జరిగిన కొన్ని పొర పాట్లు ఈ ఎన్నికల్లో జరగ కుండా చూడాలని అన్నారు. పురపాలక సంఘాల ఇన్చార్జులు కొత్త కాపు రతన్ పాండు రెడ్డి,బలరామిరెడ్డి భాస్కర్ అమరచింత ఆత్మకూర్లు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి,మద్దూర్ కోసిగి నాగుల పల్లి ప్రతాప్ రెడ్డి కొడంగల్ పున్నము చంద్ లాహోటి, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ అదనపు న్యాయవాది నందు నామాజీ కృష్ణ చైతన్య జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ ,జిల్లానాయకులు రఘు రామయ్య గౌడ్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, మిర్చి వెంకటయ్య వెంకట రాములు బిల్డర్ మదన్ అడ్వకేట్ కర్నేస్వామి సుజాత కృష్ణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి కలెక్టరేటుపై..

# ఏసీబీ నిఘా..!



- నెల గడవక ముందే ఏసిబికి పట్టుబడిన ఇద్దరు జిల్లా అధికారులు
- పౌరసరఫరాల డీఎం, డ్రైవర్ ఏసిబీకి పట్టుబడిన.. త్రుటిలో ఓ ఉన్నతాధికారి తప్పించుకున్నట్లు ఆరోపణలు
- ఇటీవలే జిల్లా వైద్యారోగ్య శాఖలో ఇద్దరు నకిలీ ఉద్యోగుల తొలగింపు
- అసలు "కలెక్టరేట్ లో ఏం జరుగుతుందని ప్రజల్లో ఆందోళన
- లంచం ఇస్తేనే పనిచేస్తున్న కొన్ని శాఖల అధికారులు
- ఇంకా కొన్ని శాఖలపై ఏసిబి ప్రత్యేక నజర్

**సూర్య, వనపర్తి ప్రతినిధి :** వనపర్తి సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఏ శాఖలో ఏం జరుగుతోంది? అధికారులు ఎప్పుడొస్తున్నారు..? ఎప్పుడు వెళ్తున్నారు..? ఎవరిని కలుస్తున్నారు..? అనే పర్యవేక్షణ లేకపోవడంతో అవినీతి అధికారులు ప్రజలను పిడిస్తున్నారు.దీంతో అవినీతి అధికారుల పట్ల ఏసీబీ ప్రత్యేక నిఘా పెట్టింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడుతున్న వారి పనిపడుతోంది ఏసీబీ. వ్యవసాయ, పౌరసరఫరాల, విద్యుత్, సబ్ రిజిస్ట్రేషన్, రెవెన్యూ, వైద్యారోగ్య, ఇతర శాఖ అధికారులు ఎవరిని కూడా ఏసీబీ అధికారులు విడిచి పెట్టడం లేదు.అవినీతికి పాల్పడుతున్న అధికారుల ను ట్రాప్ చేసి మరీ చిక్కించుకుంటోంది.పలు శాఖల్లోని అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది అవినీతి ఆరోపణలపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో పలు అవినీతిపరులపై ఏసీబీ అధికారులు నిఘా పెట్టినట్లు తెలుస్తోంది.ఇటీవల వనపర్తి జిల్లాలో ఏసీబీ అధికారుల తనిఖీలే ఇందుకు నిదర్శనం.నెల గడవక ముందే ఇద్దరు జిల్లా అధికారులు ఏసిబీకి చిక్కడం గమనార్హం.గత నెలలోనే జిల్లా వ్యవసాధికారి ఏసీబికి చిక్కారు.అది మరువకముందే వనపర్తి పౌరసరఫరాల సంస్థ మేనేజర్. జగన్, డ్రైవర్ లక్ష్మణ్ ఏసిబికి పట్టుబడ్డారు. అయితే ఏసీబీకి పట్టుబడిన అధికారి ఇచ్చిన సమాచారం మేరకు.. ఓ ఉన్నత అధికారిని పట్టుకునేం దుకు ఏసీబీ మాట వేస్తే త్రుటిలోతప్పించుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

మిగతా 2లో

## పార్టీలకతీతంగా పనిచేద్దాం

**- మున్నూరు గ్రామాన్ని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం**
**- ఉదయం నడకలు ఎమ్మెల్యే మెగా రెడ్డి**



**గోపాలపేట సూర్య:** పార్టీలకతీతంగా పనిచేసి గ్రామ సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు సర్పంచులు వార్డు సభ్యులు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు ఆదివారం ఉదయం పల్లె బాట కార్యక్రమంలో భాగంగా ఉదయం నడకలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఇటీవల గ్రామాలలో గెలుపొందిన సర్పంచులు వార్డు సభ్యులందరూ ఓటు వేసిన వెయ్యకున్న గ్రామసు లు అందరూ మనవారేనని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు మున్ననురు గ్రామంలో నిర్వహించిన ఉదయం నడకలో అన్ని శాఖల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకు న్నారు గ్రామంలోని వీధుల గుండా పర్యటించి గ్రామ ప్రజలతో మాట్లాడారు వాళ్ళు సమస్యలను అక్కడే అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారం చేయాలంటూ సూచించారు గ్రామంలో విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి ఒక్కరూ పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని తెలిపారు ఇందుకు గాను గ్రామంలో పాఠశాలలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున కోటి రూపాయలను మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు గ్రామపంచాయతీకి పక్కా భవన నిర్మాణం పల్లె దవఖాన ఏర్పాటు సిసి రోడ్ల నిర్మాణం మురికి కాలువల నిర్మాణం విద్యుత్ సమస్యల పరిష్కారం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం మున్ననురు గ్రామం నుంచి ఏదుట్ల కాశీంనగర్ గ్రామాలకు రోడ్ల నిర్మాణం గ్రామంలోని శివాలయం కళ్యాణం మండపం ఏర్పాటు గ్రామానికి రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ అరులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి మహిళా సంఘం భవనం ఏర్పాటు ఇందిరా కాలనీలో ప్లాట్లు సమస్య పరిష్కారం గ్రామంలోని కుల సంఘాలన్నీటికి సామూహిక భవనాల ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలన్నీ తనకు తెలుసని గ్రామ సర్పంచి పదవి దగ్గరనుంచి ఎంపీటీసీ, ఎంపీపీ ప్రస్తుత ఎమ్మెల్యేగా పని చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు తన సొంత గ్రామం మంగంపల్లిలో పూర్తి అభివృద్ధి సాధించామని తన సొంత గ్రామం లాగానే మున్ననూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తన కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు గత పాలకుల విషయం మనకు



మిగతా 2లో

## మేయర్‌ను గెలుచుకునేలా

# కష్టపడుదాం

**- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**
**- 50కి పైగా డివిజన్‌లలో గెలుపొందాలి : ఎమ్మెల్యే యెన్నం**



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** కార్పొరేషన్లో కాంగ్రెస్ పార్టీ మేయర్ ను గెలుచుకునేలా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ముడాచైర్మన్, పట్టణఅధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సర్వేల ప్రకారం టికెట్ కేటాయిస్తామని అన్నారు. పార్టీ జెండాలు మోసిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. టికెట్ల ఎంపిక కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టికెట్ కోసం చాలా మంది ఆశిస్తారని, కాని ఒక్కరికే వస్తుందన్నారు. టికెట్ రాకపోతే నిరాశచెందకుండా అభ్యర్థి గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని కోరారు. అత్యధికంగా కార్పొరేటర్ స్థానాలను కైవసం చేసుకుందామని అన్నారు. ప్రతి డివిజన్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను సేకరించాలని కోరారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

***50డివిజన్లకుపైగా స్థానాల్లో గెలుపొందాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి***

కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివిజన్లకు మించిన స్థానాల్లో కాంగ్రెస్‌ను

మిగతా 2లో

## పార్టీలకతీతంగా పనిచేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అవసరం లేదని గతం గురించి మాట్లాడుకోవడం అనవసరమని ముందు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని ఆయన తెలిపారు ప్రస్తుతం గెలిచిన సర్పంచ్లు వార్డు సభ్యులందరూ గ్రామానికి పెద్ద జీతాగాడులా పనిచేసే గ్రామాన్ని సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని కోరారు. తాసిల్దార్ తిలక్ రెడ్డి ఎంపీడీవో డాక్టర్ ఆయేష్ అంజుమ్ సర్పంచ్ మమత జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శీలా రెడ్డి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు సత్యం గ్రామ అధ్యక్షుడు ధీరు మల్లు యాదవ్ యూత్ అధ్యక్షులు శశి కుమార్ తదితరులున్నారు.

## కష్టపడుదాం

(మొదటి పేజీ తరువాయి)

గెలిపిస్తామని సీఎంకు మాట ఇచ్చామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టికెట్ ఎవరికి ఇచ్చినా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండి అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో స్వర్ణయుగానికి నాంది పడిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు పార్టీలకతీతంగా ప్రజలందరికి అందుతున్నాయని, అందుకే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన ఫలితాలు వచ్చాయని అన్నారు. గత రెండేళ్లలో పట్టణంలో రూ.2వేల కోట్లకుపైగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సీఎంను ఒప్పించి మున్సిపల్ కార్పొరేషన్ మంజూరు చేయించుకున్నామని అన్నారు. అనంతరం నగరంలోని వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్,నాయకులు చంద్రకుమార్ గౌడ్, జహీర్ అక్తర్, వినోద్ కుమార్, ఎన్ పీ.వెంకటేశ్, ఎం.సురేందర్ రెడ్డి, వసంత, సిజే బెనహర్ , మధుసూదన్ రెడ్డి రాఘవేంద్రరాజు, బురుజు సుధాకర్ రెడ్డి, అజ్మత్ఆలీ, షబ్బీర్, గోనెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోయిలకొండలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండల కేంద్రమైన కోయిల కొండలో ఆదివా రం కోయిలకొండ యూత్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు విక్రమ్ తేజ గౌడ్ తెలిపారు. మండల స్థాయి క్రికెట్ టోర్నమెంటులో వివిధ గ్రామాల నుంచి టీం సభ్యులు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంటును ప్రజాప్రతినిధుల హాజరై ప్రారంభించారు. అదేవిధంగా వచ్చిన వారందరికీ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. చివరి రోజున గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్ర జా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష పై అవగాహన సదస్సు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఆదివారం లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశ పరీక్ష పై అవగాహన సదస్సు, మాదిరి ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మిర్జా అన్వర్ బేగ్ తెలిపారు. ఈ సదస్సుకుఆత్మకూరు, అమరచింత, నర్వా, చిన్నచింతకుంట, మొదలగు మండలాల నుండి 82 మంది విద్యార్థులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థుల సందేహాలకు నివృత్తి చేసినట్లు ఆయన తెలిపారు .ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు.

## నేడు కేటీఆర్ రోడ్ షో బహిరంగ సభను విజయవంతం చేయండి

### - బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్



**మక్తల్ సూర్య న్యూస్** నేడు మహబూబ్ నగర్ కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న సందర్భంగా ఉదయం- 10:00 బైక్ ర్యాలీ పిస్తా హౌస్ నుండి ఎంబీసీ స్కూల్. గ్రౌండ్ లో జరిగే సభకు మండల ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్ కోరారు.

## ఏసీబీ నిఘా..!

(మొదటి పేజీ తరువాయి)

లంచాలకు మరిగిన అధికారులు వనపర్తి కలెక్టరేట్లోని పలు శాఖలను అవినీతి కేంద్రాలుగా చేసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.జిల్లాల్లో పలు శాఖలపై ఏసీబీ నిఘా పెట్టడంతో అవినీతి అధికారులు, సిబ్బంది గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి.

***అవినీతి, అక్రమాలకు కేంద్రాలుగా పలు శాఖలు..*** అవినీతి అధికారులు ప్రజలను జలగల్లా పిడిస్తున్నారు. ప్రభుత్వం ప్రజాసేవ చేస్తున్నందున భారీగా వేతనాలు ఇస్తున్న.. లంచాలకు మరిగిన అధికారులు "వనపర్తి కలెక్టరేటు లోని పలుశాఖలు అవినీతి, అక్రమాలకు కేంద్రాలుగా చేసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు ఒకే చోట ఉండాలని సమీకృత కలెక్టర్ కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మించారు. నిత్యం వందల మంది ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం ఇక్కడికి వస్తుంటారు. జిల్లాను ప్రతిబింబించే కార్యాలయ కార్యాలయాల సముదాన్ని అవినీతి, అక్రమాలకు కేంద్రాలుగా మార్చేస్తున్నారు. గత నెలలో ఓ జిల్లా అధికారి పట్టుబడిన సంఘటన మరువక ముందే.. మరో జిల్లా అధికారి పట్టుబడటం జిల్లాంతట చర్చనీశీశంగా మారింది. ఏకంగా జిల్లా వైద్యారోగ్య శాఖలో నకిలీ సర్టిఫికెట్లతో లక్షల జీతాలు తీసుకున్న ఇద్దరు ఉద్యోగుల భారీ కుంభకోణం ఆలస్యంగా బయటికి వచ్చింది.దీంతో జిల్లా కలెక్టర్ ఇద్దరు ఉద్యోగులను టర్మినెంట్ చేశారు.

***చేయితడిపితేనే పనులు..*** జిల్లాలో ఏసీబీ దాడులు జరుగుతున్నా..పలు శాఖల్లోని అధికారుల తీరులో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. జిల్లాలోని పలు శాఖల్లోని కొందరు అధికారులు మాత్రం లంచమిస్తేనే పనిచేస్తున్నారు.వరుసగా ఏదో ఒక శాఖకు చెందిన అధికారులు ఏసీబీకి పట్టుబడుతున్నా..అధికారులు లంచాలు తీసుకోవడం మాత్రం మరవడం లేదు. ప్రతి పనికీ తగిన విధంగా ఆయా శాఖల అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రధానంగా పౌరసరఫరాల విభాగం అవినీతిలో కురుకుపోయింది. మిల్లులకు ధాన్యం కేటాయింపులు, బియ్యం బకాయిలు, రేషన్ బియ్యం సరఫరా, కొనుగోలు జరుగుతుంటాయి. అయితే ఏ పని కావాలన్నా.. చేయి తడపనిదే.. ఫైలు ముందుకు కదలదనేది బహిరంగ రహస్యమే. జిల్లాలో ఎక్కువగా డీఫాల్ట్ మిల్లులు ఉన్నాయి. దీన్నే ఆసరాగా చేసుకుని ఏ పని చేయాలన్నా తాయిలాలు తీసుకుంటున్నారు.

***త్రుటీలో తప్పించుకున్న అధికారి ఎవరూ..?***

పౌరసరఫరాలో పట్టుబడిన అధికారి ఓ ఉన్నత అధికారి గురించి గుట్టు విప్పినట్లు సమాచారం.రూ. కోట్లలో ముడుపులు తీసుకున్నట్లు సమాచారం. ఆ అధికారిని పట్టుకునేందుకు ఏసిబీ అధికారులు మాటువేస్తే త్రుటీలో తప్పించుకున్నట్లు తెలిసింది. ఆ అధికారికి ముడుపులు హైదరాబాదులో ఆయన చెప్పిన ప్రదేశానికి వెళ్లి ముట్ట చెప్పినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. లేదంటే ఆ ఫైలు కదలదనేది ప్రచారం జోరుగా సాగుతుంది.

**పెచ్చుమీరిన అవినీతి..** గతంలో ఉన్న ఉన్నతాధికారులు పని చేసే వారిని ప్రోత్సహిస్తూ.. పని చేయని వారికి చుక్క లు చూపించారు.కొందరికి నిద్ర పట్టేదికాదని చెప్పొచ్చు.కానీ ఏడాది కాలంలో ఏసీబీ కేసుల్లో లంచం తీసుకుంటూ అధికారులు పట్టుబడటం చర్చనీయాంశమైంది.రోజురోజుకూ అవినీతి ఇంకా పెచ్చుమీరుతోంది. గతేడాది వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించారు. దస్తలేఖర్ల వద్ద పెద్ద మొత్తంలో నగదు లభ్యమైనట్లు తెలిసింది. నవంబర్లో ఏదుల మండలం ఏఈఓ విద్యుత్ నియంత్రణ కోసం రూ.20వేలు లంచం తీసుకుంటూ ఏసిబికి చిక్కాడు. వనపర్తి బీసీ సంక్షేమ అధికారి రూ. లక్షకు పైగా నిధులు సొంతానికి వాడుకున్నట్లు ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి సస్పెండ్ చేశారు. కలెక్టరేట్లో 7 నెలల క్రితం వైద్యారోగ్య శాఖలో 10 ట్యాబ్లు, రెండు ఇన్వేటర్లు మాయమయ్యాయి. ఎవరు చేశారో ఇప్పటివరకు తెలియలేదు. డిపిఓ కార్యాలయంలో కంప్యూటర్లు కనిపించకుండా పోయాయి. గత డిసెంబర్ 19న జిల్లా వ్యవసాయ అధికారి. ఆంజనేయులుగౌడ్ ఏసీబీ చిక్కిన సంగతిని జనం ఇంకా మరిచి పోలేదు.ఇది జరిగి పట్టుమని నెల రోజులు కూడా కాలేదు. మళ్లీ అదే కలెక్టరేట్లో పౌరసరఫరాల శాఖ డీఎం జగన్ మోహన్ ఏకంగా రూ.50 వేలు పుచ్చుకొని అవినీతి నిరోధకశాఖ ఉచ్చుకు చిక్కారు.ఇదే కేసులో డీఎస్వో కాశీవిశ్వనాథ్తోపాటు అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ను విచారణ చేశామని ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ చెప్పడంతో అసలు కలెక్టరేట్లోఏం జరుగుతుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతున్నది.

## కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఎం పోటీ



**పాలమూరు సూర్య న్యూస్:** కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రాములు అన్నారు. ఆదివారం దివిటిపల్లి డబుల్బెడ్ రూమ్ కాలనీలో జరిగిన సిపిఎం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే తమ పార్టీ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చంద్రకాంత్, కడియాల మోహన్, రాజ్ కుమార్, నాయకులు భాను ప్రసాద్, ఎండి సిద్ధిక్ పాల్గొన్నారు.

## ఈనెల 14న శ్రీ కురుమూర్తి స్వామి వారి గోదాదేవి కళ్యాణోత్సవం



**చిన్నచింతకుంట. సూర్య న్యూస్ :** తెలంగాణ పల్లె ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం లో ఈనెల 14 న ఉదయం 10 గంటలకు స్వామివారి గోదాదేవి కళ్యాణోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటన నలో తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదాదేవి కళ్యాణోత్సవాన్ని జయప్రదం చేయాలని చైర్మన్ తెలిపారు

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రావుల

**పెబ్బేరు. సూర్య న్యూస్ :** మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో ఆదివారం. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్, పూజారి గోపి స్వామిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇటీవల ఎన్నికలలో గెలుపొందినరంగాపూర్ గ్రామసర్పంచ్గా గెలుపొందిన నారమ్మ గారి హేమలత కృష్ణారెడ్డి, వార్డు సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ నేను సర్పంచ్ పదవి నుంచి రాజకీయాల్లోకి రావడం జరిగిందని రాజ్యసభ సభ్యులుగా వనపర్తి మాజీ ఎమ్మెల్యేగా అనేక పదవులు చేపట్టి అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రేస్వామి, సాయినాథ్, కృష్ణారెడ్డి వేణుమాధవ్ రెడ్డి, వీరస్వామి, నందిమల్ల అశోక్, గౌస్, గోల్డ్ బాలస్వామి, కిషోర్, వేణు, మధు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వేళలో చైనా మంజా బంద్ : ఎస్ఐ శేఖర్ రెడ్డి



**మహమ్మదాబాద్,సూర్య న్యూస్ :** సంక్రాంతి పండుగ వేళలో గాలిపటాలు ఎగరవేయకూడదని మహమ్మదాబాద్ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు.గ్రామాలలో గాలిపటాలు ఎగరవేయడంతో పక్షులకు మనుషులకు గాలిపటాలకు ఉన్న దారంతో పక్షుల కాళ్లకు మనుషుల గొంతుకు మరియు విద్యుత్ తీగలకు చుట్టుకొని ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి ఇలాంటి చైనా మాజాని వాడకూడదని అన్నారు.ఎలాంటి అల్లర్లు చేయకుండా సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు.

## తపస్ రాష్ట్ర శాఖలో పేటకు కీలక బాధ్యతలు

### రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా షేర్ కృష్ణారెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా షేర్ కృష్ణారెడ్డిని, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్ లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, పెంటయ్య ఆధ్వర్యంలో ప్రకటించినట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహ రవీందర్ తెలిపారు. ఆదివారం భాగ్యనగర్లో జరిగిన తపస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వీరికి రాష్ట్ర బాధ్యతలు ప్రకటించినట్లు వారు తెలిపారు. ఇచ్చిన బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహిస్తూ సంఘవికాసం కోసం పనిచేస్తామని షేర్ కృష్ణారెడ్డి మల్లికార్జున్ అన్నారు.

## సంతలో ఉచిత భోజనం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నవాబుపేట మండల కేంద్రంలోని జెకె ట్రస్ట్ చైర్మన్,మాజీ ఏఎంసీ చైర్మన్ నరసింహ చారి ఆధ్వర్యంలో,68వ,వారం ఉచిత భోజన కార్యక్రమం కొనసాగింది.ఆదివారం మండల పరిధిలోని దాదాపు 70గ్రామాల ప్రజలు సంతకు రావడం జరుగుతుంది.సంతకు వచ్చిన ప్రజలకు ఉచితంగా భోజనం అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని నరసింహ చారి అన్నారు.

## ఇప్పలపల్లిలో మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ



**పదర సూర్యన్యూస్:** పదర మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో ఆదివారం నాడు మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు గేమ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలకు మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. మహిళలందరిని కోటేశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన సూచించారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగి సాలమ్మ. వార్డు సభ్యులు కవిత నరేష్. అమ్రాబాద్ సింగిల్ విండో వైస్ చైర్మన్ మంగమ్మ వెంకటరామరెడ్డి. గ్రామ సంఘం మహిళ అధ్యక్షురాలు సత్యవతి. బుక్ కీపర్ శ్రీను. సామాజిక కార్యకర్త రామావత్ సేవ. తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలు సంతృప్తినిస్తుంది



**కల్వకుర్తి సూర్యన్యూస్:** సామాజిక సేవలు సంతృప్తినిస్తుందని వాస వి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 108 గవర్నర్ కల్మిచర్ల రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ సంజీవ్ యాదవ్ లు అన్నారు. ఆదివారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, వాసవి క్లబ్ కల్వకుర్తి సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అన్న దానం చేశారు. వాసవి క్లబ్ గవర్నర్, లయన్స్ క్లబ్ కల్వకుర్తి చార్టర్ ప్రెసిడెంట్ కల్మచర్ల రమేష్ కుమారుడు సాయి తేజస్ జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కు వచ్చే రైతుల ఆకలి తీర్చాలనే సంకల్పంతో సామాజిక సేవలో భాగంగా అన్నదానం చేపట్టినట్టు తెలిపారు. 400 మంది రైతులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు చిగుళ్ళపల్లి శ్రీధర్, బాదం హరీష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కల్వ హరికృష్ణ, చిదిరే శ్రీనివాస్, గుబ్బ కిషన్, దారముని గణేష్, గోవింద శ్రీనివాస్, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ శంకర్, పూరి రమేష్, బాదం రాఘవేందర్, పాలకూర్ల రవి గౌడ్, నీలా కోటేశ్వర్, పసుపుల రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## మహిళలు పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

**- మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ**

**- రైస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అమరేందర్ గౌడ్**



**కోయిలకొండ సూర్యన్యూస్:** సమాజంలో ఉన్న మహిళలు పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు అని రైస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అమరేందర్ గౌడ్ ఆదివారం మండలంలో ఉన్న గార్లపాడు గ్రామపంచాయతీలో ఉన్న హైస్కూల్లో రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 90 రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచిత కుట్టుమిషన్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా, రైస్‌స్వచ్ఛంద సంస్థ కోశాధికారినరేష్‌రెడ్డి, వందేమాతరం రవీందర్‌తో పాటు పలువు రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యునైటెడ్ ఆఫ్ హైదరాబాద్ ఆర్థిక సహకారంతో మా రైస్ రూరల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెంటర్ ద్వారా గ్రామీణ మహిళల ఉపాధి అవకాశాలు పెంచడం కొరకు 90 రోజులపాటు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించడం జరిగిందని తెలియజేశారు. శిక్షణ పూర్తయిన వారికి కుట్టు మిషన్లు ఉచితంగా అందిస్తూ ఉపాధి కల్పించడం జరిగిందని తెలియజేశారు. మహిళలకు సొంత గ్రామాలలో ఉపాధి పొంది వలసలు వెళ్లకుండా సొంతంగా కుటుంబాన్ని పోషించుకుంటారని వారు తెలియజేశారు. గ్రామాలలో మహిళలు ఆర్థిక స్థోమత కలిగినప్పుడే కుటుంబాలు మెరుగు అవుతాయని తెలియజేశారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో, కుట్టు మిషన్ నిర్వాహకులు రవీందర్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, అభంగపట్నం సర్పంచ్ వంశీ, వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు

## బిటి రోడ్డుకు మోక్షం ఎప్పుడ ఉంది



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి స్థానిక ఎమ్మెల్యే విజయుడు స్థానిక స్వాగతం నుంచి కల్లుకుంట్ల గ్రామం వరకు బీటీ రోడ్డు మంజూరు అయింది. కంకర వేసి పనులు వదిలిపెట్టడంతో రోడ్డు మీద వచ్చే ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంకర వేయడం వలన వాహనాలు వెళ్లేందుకు సమస్యగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఈ రోడ్డు సమీప నా ఆరు గ్రామాల్లోని ప్రజలకు రవాణా సౌకర్యం 44 వ జాతీయ రహదారి నుంచి. ముఖ్య పట్టణాలకు వెళ్లేందుకు ఈ రోడ్డు ప్రధానమైనది. విద్యార్థులు ప్రయాణికులు వాహనాలు వెళ్లేందుకు తీవ్ర సమస్యగా మారింది. గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కోట్ల 30 లక్షల రూపాయలతో విధులు మంజూరు చేసిన. పనులు పూర్తిస్థాయిలో కాకపోవడంతో సమస్యగా మిగిలిందని ప్రజల ఆరోపిస్తున్నారు. బివిఆర్ కన్స్ట్రక్షన్ కాంటాక్ట్ తీసుకున్న పనులు కొనసాగించకుండా అధికార పార్టీ కి చెందిన నాయకుడు ఆపుదల చేయించినట్లు నే విమర్శలు ఉన్నాయి. ఎమ్మెల్సీ ఎమ్మెల్యే స్పందించడం లేదని. పనులు కొనసాగించేందుకు అధికారులు ప్రభుత్వం స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికి సుమారు ఆరు సమస్యలు పూర్తయిన. రోడ్డు పూర్తి కాకపోవడంతో అనేక ఇబ్బందులతో ప్రయాణించే పరిస్థితి దాపరిచిందని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఏది ఏమైనా ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రాకపోకలకు వాహనదారులకు రైతులకు సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఎంతైనా ఉన్నది. ఎన్నో ఏళ్ల నుంచి కలగన్న ప్రజల కలను కలగానే మిగిల్చకుండా అందరూ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే. అధికార పార్టీ నాయకుడు కలిసికట్టుగా రోడ్డు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కార్పొరేట్ అనుకూల చట్టాలను రద్దు చేయాలి

**- సిఐటియు మండల కార్యదర్శి దశరథం**

**- పెద్దకొత్తపల్లిలో కార్మిక కర్షక పోరుయాత్ర**

**- జాతీయ విత్తన బిల్లు, లేబర్ కోడులు రద్దు చేయాలి**

**- కార్మిక కర్షక జీపు జాతాలో డిమాండ్**

**- ప్రజా హక్కులపై దాడి చేసే చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక రైతుల పోరాటం**

**- బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పెద్దకొత్తపల్లిలో కార్మిక కర్షక జాతా**



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:**మండల కేంద్రంలో కార్మిక కర్షక పోరుయాత్ర జీపు జాతా చేరుకున్న సందర్భంగా నిర్వహించిన సభకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల ఆంజనేయులు, పి. నరసింహ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి. శివవర్మ మాట్లాడతు గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ఒక వైపు సంక్షేమం పేరుతో మాటలు చెబుతూనే, మరోవైపు కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇచ్చి, ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు అప్పగిస్తోందని ఆరోపించారు.జాతీయ విత్తన బిల్లు, వికసిత్ భారత్ జీ రామ్ జీ చట్టం, నాలుగు లేబర్ కోడులు, విద్యుత్ సవరణ చట్టం, భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి చట్టాలు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను హరించేవిగా ఉన్నాయని తెలిపారు. ఈ చట్టాలన్నింటినీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా చేపట్టనున్న ఆందోళనల్లో కార్మికులు, రైతులు, ప్రజాస్వామ్య వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ 125 రోజులకు పెంపు : గ్రామీణ పేదలకు మోదీ సర్కార్ భరోసా



**ఐజ సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని పేద, కూలీ కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో చారిత్రాత్మక మార్పులు తీసుకువచ్చిందని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం అయిజ పట్టణంలోని దుర్గా నగర్ బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 100 రోజులు మాత్రమే పని ఉండేదని, ఇకపై దానిని 125 రోజులకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడమే కాకుండా, కష్టజీవుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో కూలీ డబ్బుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రతి వారం కూలీ డబ్బులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతాయని ఆయన స్పష్టం చేశారు. అవినీతికి తావులేకుండా పారదర్శకమైన పాలన అందించడంలో కేంద్ర ప్రభుత్వం ముందుందని కొనియాడారు. అనంతరం 2023 గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బలిగేర శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కేవలం హామీలే కనిపిస్తాయని, మోదీ ప్రభుత్వం మాత్రం మాట ఇచ్చినట్లుగా చేతల్లో చేసి చూపిస్తోందని విమర్శించారు. పేద ప్రజల పక్షాన నిలిచే ఏకైక ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండీడ్ మండలం బిజెపి నూతన కార్యవర్గం నియామకం





**గండీడ్ మేజర్‌న్యూస్:** వికారాబాద్ జిల్లా బిజెపి కన్వీనర్ ప్రహ్లాదరావు ఆదేశానుసారం గండీడ్ మండలం భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు క్యాసారం విజయ్ కుమార్ రెడ్డి ఆదివారం నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఉపాధ్యక్షులుగా కావలి నర్సిములు,సంటెమ్ వెంకటేష్, నందిగామ భద్రేశ్వర్, శ్రీశైలం గౌడ్,ప్రధాన కార్యదర్శులుగా కుడుముల రాజు, మల్కయ్యలను నియమించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని కులాలకు సరైన ప్రాధాన్యత ఇస్తూ బిజెపి మండల కమిటీనీ పూర్తిస్థాయిలో నియామకం చేపట్టడం జరిగిందని అన్నారు. మండల బిజెపి పెద్దలందరి సహకారంతో వారి సలహాలు, సూచనల మేరకు పనిచేసి మండలంలో బిజెపి పార్టీని మరింత పటిష్టంగా తయారు చేసి జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కృషి చేయాలని అన్నారు.

## మేరే బూత్ సబ్సే మజ్బూత్, అప్పుడే గెలుపు పక్కా

### - బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** బూత్‌స్థాయిలో పార్టీ పటిష్టంగా ఉంటేనే ఎన్నికలో గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు.ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన బూత్‌స్థాయి సమావేశంలో ఆయనముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు బూత్ లో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలనీ అన్నారు. ప్రతి వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అందరకీ అందేలా చూడాలని సూచించారు.ప్రజలతో మమేకమై ఉండి నారాయణపేట మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగురేయాలని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,కొండ య్య,ప్రతాప్ రెడ్డి,పున్నాం చంద్,లక్ష్మీకాంత్ రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ప్రధాన కార్య దర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ నందు నామాజీ, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారిణికి సన్మానం



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని ముడుమాల్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా ఆదివారం బీటీఎం సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బి.తిమ్మయ్య అధ్వర్యంలో సభ్యులు విద్యార్థి అంబిక ను శాలువాతో ఘనంగాసన్మానించి ఆర్థికసహాయం అందించారు. ఈసందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన విద్యార్థిని చదువులో రాణిస్తు మరోపక్క క్రీడల్లపై మక్కువతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమన్నారు. ఈనెల 10 నుంచి జార?ండ్‌లో నిర్వహించున్నన జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీల్లో అంబికా పాల్గొంటుందన్నారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చాటి బంగారు పతకం సాధించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ చెరువులో చేపపిల్లలు విడుదల



**రేవల్లి సూర్య న్యూస్:** నాగపూర్ గ్రామచెరువులో ఆదివారం మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సుమారు 2 లక్షల 10 వేల చేపపిల్లలను చెరువులోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ అంజలి, డిప్యూటీ సర్పంచ్ అశ్విని ముఖ్య అతిథులుగా హాజరై, చేపపిల్లలను నీటిలోకి వదిలారు, ఈ ఏడాది ప్రభుత్వం ఎంతో నాణ్యమైన, పెద్ద సైజు ఉన్న మంచి రకం చేపపిల్లలను సరఫరా చేసిందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాగపూర్ మరియు గౌరీదేవిపల్లి గ్రామాలకు చెందిన మత్స్యశాఖ సభ్యులు, వార్డు మెంబర్లు, గ్రామసులు పాల్గొన్నారు.

## రెండవ వార్డులో పోటి చేసే అవకాశం ఇవ్వాలి : సత్య రఘుపాల్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మున్సిపల్ ఎన్నికల్లో 2వ వార్డు నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్ దరఖాస్తు చేసుకున్నారు. ఆదివారం ఎంపి అరుణమ్మ సమక్షంలో పట్టణ ఆయన పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కు దరఖాస్తు పత్రం అందజేశారు.

## వాస్తవాలను అక్షర రూపంలో ప్రజలకు చేరవేసే కరదీపిక సూర్య దినపత్రిక

### - నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమస్యల వెలికి తీసే ప్రజా గొంతుక సూర్య
### - ముఖేష్ మాస్టర్ ఆర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులకు సూర్య క్యాలెండర్‌ల పంపిణీ ఆదర్శనీయం
### - లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** వాస్తవాలను అక్షర రూపంలో ప్రజలకు చేరవేసే కరదీపిక సూర్య దినపత్రిక అని లింగాల సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య అన్నారు. ఆదివారం లింగాలలోని ముఖేష్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీలోని కరాటే విద్యార్థులకు సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ వార్తాపత్రికలు చదవడంఅలవాటు చేసుకోవాలని సూచించారు. అందులో భాగంగా సూర్య క్యాలెండర్లను విద్యార్థులకు అందజేయడం ఆదర్శనీయమని అన్నారు. విలువలకు కట్టుబడి నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరచేయడం సూర్యపత్రికకె సాధ్యమని అన్నారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ కథనాలు రాస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్నదని అన్నారు. సోషల్ మీడియా ప్రభావం ఉన్నప్పటికీ జనం గొంతును పాలకుల దృష్టికి తీసుకెళ్ళుతూ ప్రజాస్వామ్య విలువలకు రక్షణ కవచంగా నిలుస్తున్నదని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా బడుగు బలహీన వర్గాలను ఆలోచింపచేసేలా వార్త కథనాలను రాస్తూ ప్రజల పక్ష్యాన నిలబడి సమస్యల వెలికి తీసే ప్రజా గొంతుక సూర్య అని అన్నారు. వాస్తవాలను ప్రజలకు తెలిపి ప్రజా చైతన్యానికి సూర్య దోహదపడుతున్నదని అన్నారు. ప్రతి అక్షరం ప్రజల పక్ష్యాన నిలిచిన సామాన్యుడి పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అంతకుముందు కరాటే లో శిక్షణ పొందుతున్న చిన్నారుల కరాటే విన్యాసాలు వీక్షించి అభినందించారు. ఆత్మరక్షణ క్రీడా కరాటేలో శిక్షణతో భవితకు రక్షణ గా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ సీఎం కప్ నిర్వహిస్తున్నదని, కరాటే విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందజేస్తానని తెలిపారు. బ్లాక్ బెల్ట్ డాన్- 2 మాస్టారు, కోచ్ ముఖేష్ అకాడమీలో విద్యార్థుల శిక్షణ గూర్చి వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎంకప్‌లో ఆడడానికి తమ విద్యార్థులు సంసిద్ధమవుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరాస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ భర్త పూజారి వెంకటయ్య, వార్డ్ సభ్యులు గుత్తి వెంకటయ్య, రమేష్,కురువ శ్రీశైలం, చిన్న నరసింహ, కోచ్ ముఖేష్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సర్పంచులకు సన్మానం



**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మండల కేంద్రంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు,గ్రామ పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సర్పంచ్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఎస్సీ, ఎస్టీ మరియు బలహీన వర్గాలకు రిజర్వేషన్ వంటి అవకాశాలు లభించాయని తెలిపారు. ఈ అవకాశాల ద్వారానే నేడు ఎస్సీ,ఎస్టీ వర్గాల వారు ప్రజాప్రతినిధులుగా ఎదిగి, సర్పంచులుగా ఎన్నిక కావడం గర్వకారణ మని పేర్కొన్నారు.సర్పంచులు గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తూ,ప్రజల సమస్యలను గుర్తించి,అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, సంక్షేమ పథకాల అమలులో సర్పంచుల పాత్ర మరింత బలోపేతం కావాలని తెలిపారు.తమపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు న్యాయం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన చేయూత స్వచ్ఛంద సంస్థను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పి.ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మాధవ్, జిల్లా ఉపాధ్యక్షులు సోఫీ, కోరేవాణి అనిత, మద్దూరు మండల ఎస్సీ ఎస్టీ సర్పంచులు పాల్గొన్నారు.

## విలువలకు అద్దం పట్టే పత్రిక సూర్య

### - ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధి సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ
### - అంబటిపల్లి సర్పంచ్ జంబూల శ్రీవాణి హనుమంత్ రెడ్డి



**లింగాల, మేజర్‌న్యూస్:** పత్రికా రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఎన్నో సమస్యల పరిష్కారానికి కేంద్రబిందువుగా నిలిచి సూర్య దినపత్రిక పని చేస్తున్నదని అంబటిపల్లి సర్పంచ్ జంబుల శ్రీ వాణి హనుమంత్ రెడ్డి అన్నారు. ఆదివారం తన భర్త మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు జంబూల హనుమంత రెడ్డి తో కలిసి సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను అంబటిపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు న్యాయం జరిగే వరకూ సూర్యపత్రిక నిరంతరం పనిచేస్తున్నదని కొనియాడారు. విలువలకు అద్దం పట్టే సూర్య పత్రికలో లో పలు శీర్షికలు చదవడానికి ఎంతో ఆసక్తికరంగా ఉంటాయని ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్నదని తెలిపారు. దేశ,రాష్ట్ర రాజకీయాలను పరిస్థితులను ప్రజలకు అర్థమయ్యే రీతిలో ప్రోత్సహించే పత్రిక అని చెప్పారు. సోషల్ మీడియా శర వేగంగా అభివృద్ధి చెందిన విషయాల పట్ల సమగ్ర సమాచారాన్ని అందిస్తున్నది దినపత్రికలేనని ఈ క్రమంలో సూర్య దిన పత్రిక ముందు వరుసలో ఉంటుందని అన్నారు.కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సూర్య నిరంతరం కృషి చేస్తున్నదని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యలను వెలికితీస్తూ అతి తక్కువ సమయంలో ప్రజల మన్ననలను సూర్యపత్రికపొందుతున్నదని కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాసి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొస్తున్న సూర్య దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు జంబూల హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేష్, చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు క్రీడా సామగ్రి వితరణ



**లింగాల, మేజర్ న్యూస్:** మండలంలోని అవుసలికుంట గ్రామంలో దామోజ్జు శ్రీనువాసులు చారి తన సొంత డబ్బులతో క్రికెట్ టీంకు బ్యాట్లు, వికెట్లుతో పాటు క్రీడా సమాగ్రిని ఆదివారం గ్రామ సచివాలయం వద్ద వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాసచారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు చదువుతో పాటు శారీరక ఉల్లాసం కూడా ముఖ్యమని, వారిలో క్రీడల పట్ల నైపుణ్యం పెంచటమే తమ సంస్థ ధ్యేయమని చెప్పారు. దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత తలచుకుని ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు.క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని విద్యార్థులు యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉదయం వ్యాయామం చేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గౌతమ్ కుమార్, శ్రీను, కురుమయ్య, స్వామి, రాజు, కురుమయ్య, రమేష్, శ్రావణ్ కుమార్, స్వామి, పవన్, శివ, బాలు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ శశికళ ప్రవీణ్‌కు సన్మానం



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న లింగల్చేడు సర్పంచ్ శశికళ ప్రవీణ్ కు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సర్పంచి వార్డు మెంబర్‌గా గెలుపొందిన శుభ సందర్భంగా మండల శాఖ తరపున శాలువాలతో సన్మాన చేయడం జరిగిందని తెలియజేశారు. లింగల్చేడ్ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కె రాఘవేందర్, కె వీర రాఘవులు, చంద్రశేఖర్, మఠం మల్లికార్జున్, యం విశ్వనాథం యం మల్లికార్జున్ బి శివరాజ్ బి నాగరాజు సి శివకుమార్ పాల్గొన్నారు

## రోడ్డుకు మరమత్తు పనులు చేయించిన సర్పంచ్ డిజె శీను నాయక్



**బాలానగర్ సూర్య:** మండల పరిధిలోని చెన్నంగులగడ్డ తండా గ్రామ పంచాయతీ రూప్సింగ్ తండా వాసులు బాలానగర్ నుండి తిరిగి తండకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్న తండాప్రజల సమస్యను తెలుసుకున్న సర్పంచ్ డిజె శీను నాయక్ పెద్దయ్యపల్లి చౌరస్తా నుండి తిరిగి రూప్సింగ్ తండకు వెళ్లేందుకు 44వ జాతీయ రహదారి ప్రక్కన గల సర్వీస్ రోడ్డును ఆదివారం గ్రామపంచాయతీ ప్రజలతో కలిసి జేసీబీ ద్వారా మరమ్మత్తు పనులను చేయించి రూప్సింగ్ తండా వాసులకు రాక పోకలకు అసౌకర్యం కలగకుండా చేశారు. రూప్ సింగ్ తాండావాసులు సర్పంచ్ నేనావత్ శీను నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచి జయరాం, వార్డు సభ్యులు రాందాస్ నాయక్ మరియు కవిత రమేష్ నాయక్, భూపాల్ రెడ్డి , నేనావత్ రాజు, వీ రాజు, శ్రీను, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీల్లో పియు విజేతగా నిలవాలి - వీసీ శ్రీనివాస్



**పాలమూరు యూనివర్సిటీ క్రీడా విభాగం సూర్యన్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించేటటువంటి సౌత్ జోన్ మరియు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ చెన్నయ్, తమిళనాడు లో ఈనెల 13 నుంచి 19 వరకు జరిగే హాకీ సౌత్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ హాకీ పురుషుల క్రీడాకారులు ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ ఎంపికైన హాకీ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి వారికి ట్రాక్ షూట్ మరియు టీంయూనిఫాంలో అందజేసి క్రీడల్లో మంచి నైపుణ్యాలు సాధించి హాకీ జట్టు పాలమూరు యూనివర్సిటీకి ఒక గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్. పూస రమేష్ బాబు మాట్లాడుతూ ,క్రీడాకారులకు అవసరమైన క్రీడా సదుపాయాలను కల్పిస్తామని అదేవిధంగా క్రీడాకారులు కూడా మంచి ప్రతిభతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. ఎన్. చంద్ర కిరణ్ ,యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా. వై శ్రీనివాసులు, కోచ్ సాగర్ వనపర్తి అకాడమీ లతో ఎంపికైన క్రీడాకారులు ఉన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసు కోవడం, పరిష్కరించడంలో భాగంగా ఈ 12న జిల్లా డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ప్రజలు, ఫిర్యాదుదారులు కాల్ చేయాలనుకునే వారు ఎస్పీ ఆఫీస్ నంబర్: 0850 6281182 కు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00లివరకు కాల్ చేయాలని తెలిపారు. స్వయంగా ప్రజలతో మాట్లాడి ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తాన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ నిర్వహణ

- తెలుగు సంస్కృతికే అద్దం ముగ్గు
- ఎంపీ డికె అరుణ
- పోటీలో పాల్గొన్న అందరూ విజేతలే
- కిరణ్ కుమార్ రెడ్డి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** పద్మావతికాలనీలో ఆదివారం ఘనంగా సంక్రాంతి ముగ్గులపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా డికె అరుణమ్మ యంపి మరియు జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మజా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు డికె అరుణమ్మ యంపి మాట్లాడుతూ ముగ్గు అనేది కేవలం ఇంటి ముందు వేసే అలంకరణ కాదు.. అది మన తెలుగు సంస్కృతికి అద్దం పట్టే ఒక అద్భుతమైన కళాఖండం అన్నారు.కార్యక్రమ నిర్వాహకులు కిరణ్ కుమార్ రెడ్డి ని అరుణమ్మ అభినందించారు. పద్మావతి కాలనీ వీధులన్నీ రంగుల హరివిల్లులా మారిపోయాయి. చేతి వేళ్ల నుంచి జాలువారిన ముగ్గులు చూస్తుంటే, సాక్షాత్తు ఆ లక్ష్మీదేవి మన కాలనీలోకి నడచి వచ్చినట్లుగా ఉంది. గృహిణిగా ఇంటి బాధ్యతలు మోస్తూనే, ఇలాంటి కళాత్మక పోటీల్లో మీరు చూపిస్తున్న ఉత్సాహం నిజంగా అభినందనీయం.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ?ఈ పోటీ ముఖ్య ఉద్దేశ్యం పోటీ అంటే ఒకరు గెలవడం, మరొకరు ఓడిపోవడం కాదు. మన మధ్య ఉన్న ఐకమత్యాన్ని చాటడం, మన తరాల నాటి సంప్రదాయాన్ని మన పిల్లలకు చూపించడం అన్నారు.ఇక్కడ వేసిన ప్రతి ముగ్గు వెనుక ఒక కష్టం ఉంది, ఒక సృజనాత్మకత ఉంది. అందుకే నా దృష్టిలో ఇక్కడ పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలే అన్నారు. ?ముగ్గులతో మన ముంగిటనే కాదు, మన అందరి మనసుల్లో కూడా కొత్త వెలుగులు నిండాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు, వాలంటీర్లకు మరియు ఉత్సాహంగా పాల్గొన్న పోటీదారులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు. ?మొదటి బహుమతి:కె.వాణిశ్రీ రెండవ బహుమతి:యస్.సుమిత్ర, మూడవ బహుమతి: ఇ.మహేశ్వరి, విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ పద్మజా రెడ్డి ,కృష్ణవర్ధన్ రెడ్డి,యువ నాయకులు నవీన్ రెడ్డి,గడ్డం నాగరాజు, భానుప్రకాష్ అజయ్ కుమార్, రాము, మనోహర్, రాకేష్, శివ, కన్నా,సాయి పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

- 29వార్డులో సంక్రాంతి ముగ్గుల పోటీలు
- గెలుపొందిన విజేతలకు నగదు బహుమతుల ప్రధానం
- పాల్గొన్న మాజీ ఎంపి.రావుల





**సూర్య, వనపర్తి ప్రతినిధి :**సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని మాజీ ఎంపీ,బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.రావుల చంద్రశేఖర్ రెడ్డి కొనియాడారు.మాజీ కౌన్సిలర్ భారతి-ప్రేమ్‌నాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో 29వార్డులో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత శివమ్మ,రెండవ విజేత సిరి,మూడవ విజేత సుజాతలకు నిర్వాహకులు ఇచ్చిన రూ.10వేలు, రూ.5వేలు, రూ.2500 లతో పాటు రావుల ప్రత్యేకంగా కుంకుమ భరిణీలు బహూకరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించిన నిర్వాహకులను ఆయన సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలు మర్చిపోతున్న తరుణంలో సంక్రాంతి ముగ్గులు కనువిందు చేసే విధంగా సంస్కృతిని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు తెలియజేయడం శుభసూచకమని పేర్కొన్నారు.ముగ్గుల పోటీల్లో గంగిరెద్దుల విన్యాసాలను రావుల వీక్షించి బాలబాలికలకు పతంగులు అందించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, నిర్వాహకులు.రమేష్ చంద్ర, సత్యనారాయణ రెడ్డి, మారం బాలేశ్వరయ్య, రామచంద్రారెడ్డి, పలుసశంకర్ గౌడ్, బైరోజు చంద్రశేఖర్, చీర్ల రాజేందర్, నాయకులు సయ్యద్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో వనపర్తి పట్టణాభివృద్ధికి రూ. 897 కోట్లు మంజూరు

- రూ.60లక్షలతో చేపట్టిన వీధిదీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** కేవలం రెండు సంవత్సరాలలోనే వనపర్తి పట్టణ అభివృద్ధికి సీఎం. రేవంత్ రెడ్డి రూ. 897 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.రూ. 60లక్షలతో చేపట్టిన వీధిదీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ. 2 కోట్ల 50 లక్షలు మంజూరయ్యాయని, ఇందుకు సంబంధించి పట్టణంలో అధునాతన వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించి రూ.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణాన్ని రాష్ట్రంలోనే గుర్తింపు పొందేలా చేయడమే తన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.పెబ్బేరు మున్సిపాలిటీకి సైతం ఒకరూ.కోటి 23 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, ఇందులో రూ.20 లక్షల వీధి దీపాల ఏర్పాటుకు కేటాయించి నేడు వీధిదీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిఈ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ భాస్కర్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు. వెంకటేష్, బ్రహ్మం, కృష్ణయ్య, నక్కారాములు, పరశురాం, గోపాల్,విభూది నారాయణ,లక్కాకుల సతీష్ పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థి స్వాతిని అభినందించిన సంజీవ్ ముదిరాజ్

**పాలమూరు సూర్య న్యూస్:** మంచి ర్యాంకు తో టీ ఆర్ ఆర్ ఎం కళాశాలలో ఎం.బీ.బీ.ఎస్ సీటు సాధించిన హన్వాడ మండలం ముని మోక్షం గ్రామానికి చెందిన స్వాతిని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం వారి నివాసానికి వెళ్లి స్వాతిని అభినందించారు. ఎం బీ బీ ఎస్ చదువు ఖర్చు కోసం లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చి బాగా చదువుకోవాలని సూచించారు. స్వాతి తల్లి దండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పెద్దమందడి సర్పంచును సన్మానించిన రజక సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ



**పెద్దమందడి. సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన నూతన సర్పంచ్ సూర్య గంగమ్మ రవిని ఆదివారం రజక సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ పెద్దమందడి మండల కేంద్రంలోని రజక కుటుంబ సభ్యులకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులను, ఆసరా పింఛన్ లేని వారికి అనంతరం సర్పంచ్ సూర్య గంగమ్మ రవి మాట్లాడుతూ ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులను ఆసరా పింఛన్లను ఇప్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు

## సంక్రాతి నేపథ్యంలో వీధిలైట్‌లు ఏర్పాటు



**రేవల్లి సూర్యన్యూస్:** మండలపరిధిలోని నాగపూర్ గ్రామంలో సంక్రాతి పండుగ నేపథ్యంలో నూతన సర్పంచ్‌లోడే అంజలమ్మ శ్రీశైలం వీధి లైట్ లు ఏర్పాటు చేశారు. గ్రామంలో నూతనంగా సర్పంచ్ ఎన్నికైన లోడే అంజలమ్మ శ్రీశైలం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఆదివారం గ్రామంలోని ప్రధాన రహదారి, పలు వీధులలో ఉన్న దారులు, కూడాళ్ళ వద్దా ఉన్న విద్యుత్ స్థంబాలకు సర్పంచ్ ఆధ్వర్యంలో తమ స్వంత నిధులతో వీధి లైట్ (ఫోకస్ లైట్)లు బిగించారు. పండుగ సందర్భంగా వీధి దీపాలా ఏర్పాటు పై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ డిప్యూటీ సర్పంచ్ అశ్విని రాంచందర్, వార్డ్ నెంబర్లు, గ్రామ నాయకులు మరికంటి వేణుగోపాల్, కర్ణిక లింగస్వామి, రాములు, యాలల చందు, సుభాహన్‌ల సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు స్తంబాలకు వీధి లైట్‌లు ఏర్పాటు చేశారు.

## విజేతలకు బహుమతులు అందజేత



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. పాల్గొన్న వారికి ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి విజేత శ్రీమతి మాధవి, రెండో బహుమతి,ఎం లాస్య ,మూడవ బహుమతి రేణుక గెలుచుకోవడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ న్యాయ నిర్ణయతలు గా వచ్చిన అతిథులు అనురాధ, సరస్వతి, కల్పన, నాగ ప్రియ, డీకే పారిజాతమ్మ పాల్గొన్నారు. స్వామి వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ బహుమతులు దాత. డీకే విశ్వ ప్రకాష్, డీకే కృష్ణ జ్యువెలర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సంస్కృతి సాంప్రదాయాలు గుర్తు ఉండదుగాను ఇలాంటి పోటీలకు ప్రోత్సాహం అందించేందుకు నా వంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్రీనివాసులు, బాలు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మండల వడ్డెర కమిటీ ఎన్నిక



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నవాబుపేట మండల వడ్డెర సంఘం సమావేశం మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మండల వడ్డెర నూతన సంఘమును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ మండల అధ్యక్షునిగా కొల్లూర్ విడగొట్టి నరేష్,ఉపాధ్యక్షులుగా పోమాల ఇరుగదిండ్ల వెంకటేష్, కార్యదర్శిలు విడగొట్టి నర్సింలు,సంపంగి రాజును ఎన్నుకున్నట్లుగా అధ్యక్షులు నరేష్ తెలిపారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తేనే ఎన్నికల్లో విజయం

### - అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కార్యకర్తలు పనిచేయాలి

### - బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్




**సూర్య,వనపర్తి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ఫలాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి చేరేలా బూత్ కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి. పోతుగంటి భరత్ ప్రసాద్ పిలుపునిచ్చారు.ఆదివారం కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రాంగణంలో బీజేపీ జిల్లా స్థాయి బూత్ నిర్మాణ అభియాన్ కార్యశాల కార్యక్రమానికి ఆయన హాజరైయ్యారు.ఈ సందర్భంగా పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ బూత్ స్థాయి అనేది బీజేపీ పార్టీకి మూల బలమని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తేనే ఎన్నికల్లో ఘన విజయం సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి కార్యకర్త తనకు కేటాయించిన బూత్‌లో ఓటర్లతో నిరంతరం సంబంధం కలిగి ఉండాలని..కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధి ఫలాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి చేరేలా బూత్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీల నిర్మాణం,ఓటర్ లిస్ట్ పరిశీలన,కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి,సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు మెంటం పల్లి పురుషోత్తం,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కల్పన, కో కన్వీనర్ దాసరాజుల ప్రవీణ్, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చురాములు,జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్,పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి సుగురు రాముతదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైన ధరూర్ విద్యార్థి యుక్తశ్రీని సన్మానించిన ధరూర్ సర్పంచ్ డి.ఆర్.విజయ్ కుమార్



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జాతీయ స్థాయికి ఎంపికైన ధరూర్ మండల కేంద్రానికి చెందిన యుక్త శ్రీ రాష్ట్ర స్థాయిలో శుక్రవారం జరిగిన వైజ్ఞానిక సదస్సులో రైతులకు ఉపయోగపడే స్మార్ట్ ఫార్మింగ్ ప్రాజెక్టును తయారుచేసి ప్రదర్శించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి వైజ్ఞానిక సదస్సుకు ఎంపికైంది. ఈ సందర్భంగా ధరూర్ సర్పంచ్ డి. ఆర్. విజయకుమార్ యుక్త శ్రీ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి విజయ్‌కుమార్ మాట్లాడుతూ చదువులో జాతీయస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన ఎంపికైనటువంటి యుక్త శ్రీ యొక్క ప్రతిభ మిగతా విద్యార్థులకు ఆదర్శవంతం కావాలని ఈ సందర్భంగా కొనియాడారు.భవిష్యత్తులో జాతీయ స్థాయిలో ధరూర్ కు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇదన్న, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , భాస్కర్ రెడ్డి, చిరు, బాలరాజు, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి , రాజు, రంగన్న,శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎరుకల సామాజిక వర్గంపై దాడులు సహించేది లేదు

### - రెడ్డిపల్లి ఎరుకల చెన్నప్ప కుటుంబానికి న్యాయం చేయండి

### - తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం మరియు అంబేద్కర్ సంఘం డిమాండ్



**గండీడ్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రములో ఎరుకల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, సంక్షేమ పథకాల అమలు, అధికారుల వేధింపులు, వివక్ష మొదలగు అంశాల గురించి తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నకల్ ఎలుసరి కృష్ణయ్య ఏకలవ్య గారు మరియు ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిద్యాల్ బోరు కృష్ణయ్య గారు పలు అంశాలపై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో ఎరుకల ప్రజలు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక తాతల కాలం నుండి అనేక కుటుంబాలు పందుల పెంపకం మీద ఆధార పడి కుటుంబ పోషణ చేసుకుంటూ జీవిస్తున్నారు. అట్టి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత పేరుతో పందుల్ని చంపడం, తీసివేయడం, దాడులకు పాల్పడడము లాంటి చర్యలు చేపడుతున్నారు. కానీ రాష్ట్ర హైకోర్టు, మానవ హక్కుల కమిషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లాంటి సంస్థలు పందులపెంపకం మీద ఆధార పడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపించి, షెడ్లు నిర్మించి, నీటి వసతి కల్పించి ఆహార వసతి కల్పించి గ్రామాల నుండి తీసివేయాలి అని ఆదేశాలు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయకుండా వేధింపులకు గురి చేయడం, దాడులకు పాల్పడడం మంచిది కాదని మేము హెచ్చరిస్తూ, నిరుపేద ఎరుకల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు, నాయకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ముష్రీఫ ఆశన్న,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పగిద్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ గ్రామ ఉపసర్పంచ్ గుముడాల చెన్నయ్య , మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నబాద్ వెంకటయ్య,తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుసరి తిరుమలేశు, వికారాబాద్ జిల్లా పరిగి సీనియర్ నాయకులు మాన్యా డ్ బసప్ప, రాములు, సాళ్వా యాదయ్య, శ్రీనివాస్, స్థానిక తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముద్దని చెన్నప్ప, ముద్దని చెంద్రయ్య, అడ్డాకుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎలుసరి రామస్వామి, బోగారం శ్రీను, మాన్వాటి రామకృష్ణ, సాయులు, భక్తిమల్ల లక్ష్మయ్య, దళిత గిరిజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందాలి

### - జేపల్లి సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్



**చారకొండ, సూర్యన్యూస్:** ప్రతిఇంటింటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలని సర్పంచ్ అన్నారు. జెపల్లి గ్రామపంచాయతీలో ప్రజలకు సరఫరా చేసే త్రాగునీటి వాటర్ ట్యాంకర్లను సిమికల్ ద్వారా శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సర్పంచ్ అమినా అశోక్ రాథోడ్ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనది. ప్రతి ఇంటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందేలా నిత్యం శ్రద్ధ తీసుకుంటాం. ప్రజల క్షేమమే మా లక్ష్యం. అందుకే త్రాగునీటి ట్యాంకర్లను తరచూ శుభ్రపరుస్తూ, ఆరోగ్య రక్షణకు కట్టుబడి పనిచేస్తాం" అని తెలిపారు.గ్రామంలో స్వచ్ఛమైన నీటి సరఫరా ఉండేందుకు గ్రామపంచాయతీ నిరంతరం చర్యలు తీసుకుంటమని అన్నారు పంచాయతీ కార్యదర్శి మల్లేష్, వార్డ్ మెంబర్ నరేష్, రాములు, గోవర్ధన్ రెడ్డి,లక్ష్మయ్య, కృష్ణయ్య, జంగమ్మ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి



**తెలకపల్లి సూర్య న్యూస్:** మండల పరిధిలోని తాళ్ల పల్లి కార్వంగ గ్రామాల మధ్య గల కల్వర్టును వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రభావంతో కల్వర్టు ఇరు వైపులా రోడ్డు ధ్వంసం అయింది, కంకర రాళ్లు తేలడంతో వాహనాల రాక పోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడి యాతన పడుతున్నారు, రాత్రి వేళల్లో ద్విచక్ర వాహన దారులు కిందపడి పోయి గాయాల పాలవుతున్నారు, కల్వర్టు అధ్వానం మారిన తీరు పై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడం లేదని ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు మరమ్మతులను వెంటనే చేపట్టాలని అయా గ్రామాల ప్రజలు, వాహనదారులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## ఉమ్మడి జిల్లా విహెచ్‌పి సమావేశంలో పేట విహెచ్‌పి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** పాలమూరులో జరిగిన రెండు రోజుల విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సమావేశంలో నారాయణపేట జిల్లా నుండి అధ్యక్ష ,కార్యదర్శులు, సురేఖ కన్నశివకుమార్, వడ్ల శ్రావణ్ కుమార్, భీమేష్, ఉమాదేవి, నిర్మల, ఏ రాములు, మరాఠీ నారాయణ, డాక్టర్ బాలరాజ్, సాయప్ప, వేణుగోపాల్ పాల్గొన్నారు రాబోవు రోజుల్లో జరపవలసిన కార్యక్రమాల గురించి యువజన చేయడం జరుందా ని విహెచ్ పి ప్రధాన కార్యదర్శి కన్న శివకుమార్ తెలిపారు

## చైనా మాంజ విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణ పేట పట్టణంలో యదెచ్చగా మాంజా దారం అమ్మకాలు జరు గుతున్నాయని విక్రయ దారులపై చర్యలు తీసుకోవాలని ఓబీసి మోర్చ నారాయణ పేట జిల్లా నాయకులు బాల్ రాజ్ యాదవ్ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. అబశ్రీశ్రీనారాయణపేట జిల్లా కేంద్రం లో యాదెచ్చగా మంజా దారం అమ్మకాలు జోరుగా సాగుతోందని. పలు శాఖల అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని అన్నారు. మంజాదారంతో ప్రమాదాలు పొంచి ఉన్న అధికారులు మౌనంగా ఉండడం మంచిది కాదు అని తెలిపారు. పతంగి తెగడం వల్ల దానికి ఉన్న మంజా దారం ఇళ్ళ స్థలాల పైనకానీ రోడ్ల పైన కానీ పడుతున్నాయని అన్నారు. అబశ్రీశ్రీఇప్పటికైనా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కోడేరు, సూర్యన్యూస్:** మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై వేణుగోపాల్‌ని కోడేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు సురభి చలపతిరావు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పుష్పగుచ్ఛంతో మరియు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో అందరూ సమైక్యంగా పనిచేయాలని వారు మాట్లాడారు.

## తెలంగాణ నిరుద్యోగ పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ నిరుద్యోగ పోరాట సమితి క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్‌లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లానాయకులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు మెట్ట యాదయ్య మాట్లాడుతూ తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించి, ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జుట్ల రవికుమార్, సురేష్, ఉమ్మడి జిల్లా నాయకులు ఉమేష్, సంతోష్ ,లక్ష్మణ్ పాల్గొన్నారు

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**కోడేరు, సూర్య న్యూస్:** మండల పరిధిలోని నార్య నాయక్ తండాలో ఈ నెల 12న సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నార్య నాయక్ తండా సర్పంచ్ ముడావత్ శివనాయక్ మరియు హనుమంత నాయక్, బాబు నాయక్ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు వివరణ కోసం 8501833973, 9347025139, 9440894375 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు. ఆటలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 40,000, రెండవ బహుమతి 20,000, మూడవ బహుమతి 10,000 అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు : ఎస్సై శ్రీనివాస్



**అడ్డాకుల, సూర్య న్యూస్:** మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడ పడ రాదు చేయకూడదని అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ టోల్ ప్లాజా దగ్గర 37వ జాతీయ రోడ్డు భద్రతమాసంలో భాగంగా 11వ రోజు వాహనదారులకు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. జాతీయ రహదారి భద్రత నియమ నిబంధనలు పాటించాలని, హెల్మెంట్ ధరించాలని, అతివేగంతో ప్రయానించవద్దని, అధిక లోడ్ వేయవద్దని సూచించారు. రాంగ్‌రూట్‌లో ప్రయాణం చేయరాదని కోరారు.రోడ్ భద్రతా పట్ల ప్రతి ఒక్కరూ అవగాహణ ఉండాలని, ఇతరులకు అవగాహణ చేయాలని, కోరారు. ఆ తర్వాత కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కారు నడిపే వారికి సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను వివరించారు. సేఫ్టీ ఇంచార్జ్ రఘునందన్ గౌడ్, షిఫ్ట్ ఇంచార్జీ సురేందర్ రెడ్డి, రూట్ సిబ్బంది కురుమూర్తి, గోవర్ధన్, రాములు పోలీసులు, వాహన దారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సురేందర్ రెడ్డి మృతి

### గ్రామాన్ని కంటతడి పెట్టించిన సురేందర్ రెడ్డి మృతి



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని పెద్దకర్నాముల గ్రామానికి చెందిన పరమాల సురేందర్ రెడ్డి (45) ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబానికి ఏకైక ఆధారమైన సురేందర్ రెడ్డి అకాలంగా కన్నుమూయ డంతో భార్య, చిన్నారి కూతురు అనాధలయ్యారు. చిన్న వయసులోనే జీవన పోరాటానికి ముగింపు పలకడంతో గ్రామమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ నిర్మాణ రంగ కంపెనీలో సూపర్వైజర్‌గా పని చేస్తూ కష్టపడి కుటుంబాన్ని పోషించేవారు. ఉదయం పనికి వెళ్లే ప్రతి రోజు లాగే ఉత్సాహంగా మాట్లాడిన సురేందర్ రెడ్డి ఇక లేరన్న వార్త గ్రామానికి చేరగానే శోకసంద్రంగా మారింది.ఆయనతో కలిసి పనిచేసిన వారు, స్నేహితులు, బంధువులు కన్నీళ్లతో నివాళులర్పిస్తున్నారు.ఇంట్లో చిన్నారి కూతురి భవిష్యత్తు, భార్య జీవన భారం ఒక్కసారిగా ప్రశ్నార్థకంగా మారింది. కష్టపడి నిలబెట్టుకున్న కుటుంబానికి ఈ మృతి తీరని లోటుగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకుని, ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషులు హృదయపూర్వకంగా కోరుతున్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన కావలి గోవింద్



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో చౌడేశ్వరి జాతర పురస్కరించుకొని ఆజాద్, హనుమాన్ యూత్ వారి ఆధ్వర్యంలో పెబ్బేర్ ప్రీమియర్ లీగ్-16 మున్సిపల్‌గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు ప్రారంభమవుతున్న త్వరణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వైశాగాపూర్ కావలి గోవింద్ తమ సంత ఖర్చులతో క్రీడాకారులకు ఆదివారం పెబ్బేర్ మున్సిపల్ చెందిన యువకులకు క్రికెట్ కిట్ బ్యాట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడాలను రాణించాలన్నారు, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి అని అన్నారు, ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సహించిన కావలి గోవింద్ కు. ఆజాద్ యూత్ సభ్యులు హనుమాన్ యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## వేరుశనగ గరిష్ట ధర 9060



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం వేరుశనగ గరిష్ట ధర 9060, మోడల్ ధర 7669, కనిష్ట ధర 5800 ధర పలికిందని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సెక్రటరీ శివరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 258 మంది రైతులు 2768 క్వింటాల వేరుశనగను మార్కెట్ యార్డ్ కు తేవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కందులు గరిష్టధర 6715, మోడల్ ధర 6629, కనిష్ట ధర 6619 ధర పలికిందని సెక్రెటరీ తెలిపారు. రైతులు తమ పండించిన పంటను ఆరబెట్టుకొని తేమశాతం లేకుండా తేవాలని సెక్రెటరీ శివరాజ్ సూచించారు. దళారుల చేత మోసపోకుండా మార్కెట్ యార్డ్ లోనే రైతులు తమ పంటను విక్రయించాలని కోరారు, రైతులకు కావలసిన వసతులు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రగతి హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**ఆత్మకూరు/సూర్యన్యూస్:** ఆత్మకూరుపట్టణంలోని ప్రగతి హైస్కూల్ నందు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అందు లో భాగంగా విద్యార్థిని లు ముగ్గుల పోటీలలో భాగంగా రకరకాల ముగ్గులు వేసి వాటికి రంగులు అద్ది ఎంతో ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు పాఠశాల కరస్పాండెంట్ బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో మరియు సాంస్కృతిక పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గారు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమము ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ 11 నుంచి 18 వరకు విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. అందులో భాగంగా విద్యార్థులందరూ సెలవులను సద్వినియోగం చేసుకోవాలని, వృధా చేసుకోవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి మేఘన చేయూత



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల పరిధిలోని పామ్ రెడ్డి పల్లి గ్రామంలో ఆదివారం వడ్డే తిక్కన అనారోగ్యంతో మరణించిన విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మన ప్రియతమ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తోడి మెగా రెడ్డి గారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. వారి అంత్యక్రియల కోసం 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో మధిర శ్రీశైలం కొంకలి నరేష్, చిన్నయ్య, రాజశేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ధరూర్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలో రజక సంఘం సమావేశం నిర్వహిం చారు. రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు పూలమా లలు అర్పించారు. ఈ సమావేశం నందు నూతన కమిటీ ఎన్నిక నిర్వహించినారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రజక నర్సింలు, జిల్లాఉపాధ్యక్షులు ఉప్పేర్ అంజి ,ధరూర్ మండల అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ నవరన్న, డాక్టర్ శ్రీనివాసులు, పెద్ద రాములు, రంగేష్, జిల్లా నాయకులు మరియు మండల నాయకులు వివిధ గ్రామ సంఘ నాయకులు పాల్గొని ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ధరూర్ మండల నూతన కమిటీ మండల అధ్యక్షులుగా సి.మల్లేష్, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శిగా సంజన్న, సహాయ కార్యదర్శిగా పరుశరాముడు, కోశాధికారిగా వెంకటేష్, ఆర్గనైజర్ కాకి పరుశు రాం, గౌరవ అధ్యక్షులు మన్నెంకొండను ఎన్నుకున్నారు. నూతన మండల కమిటీ సభ్యులకు జిల్లా సంఘం అధ్యక్షులు ఎప్పుడు అందుబాటులో ఉండి ఏ సమస్యలైనా పరిష్కరించడానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## చైనా మంజాను ఉపయోగించవద్దు : ఎస్సై జయన్న



**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని చైనా మంజ వాడకుండా, సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఆత్మకూరు ఎస్సై జయన్న తెలిపారు. చైనా మంజ ఎవరైనా విక్రయించిన ,వినియోగించిన దానివల్ల ఎవరికైనా ప్రమాదం జరిగినట్లయితే, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు, జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. చైనా మంజ వలన సాధారణ ప్రజలకు, వాహనదారులకు, పక్షులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని కావున దానిని ఉపయోగించ కూడదని తెలిపారు. పోలీసుల సూచనలు పాటించాలని సూచించారు.

## సంక్రాంతి పండుగకు రామాలయం దగ్గర ఏర్పాట్లు



**గోపాలపేట సూర్య :** సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం చుట్టూ సర్పంచ్ స్వప్న భాస్కర్ పనులను చేపట్టారు సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి ఆలయం చుట్టు ఎద్దుల బండ్ల ప్రదక్షణ కార్యక్రమం ఉంటుంది కాబట్టి ఆలయం చుట్టు డోజర్ పెట్టి క్లీన్ చేయడం జరిగింది ఎద్దుల బండ్ల తో పాటు ట్రాక్టర్లు ప్రదక్షిణ చేసేందుకు ఏర్పాటు చేపట్టారు ఈ కార్యక్రమంలో మన్యం నాయక్ వార్డు సభ్యులు విష్ణు వెంకటేష్ తదితరులున్నారు

## నేడు భీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి జిల్లా కేంద్రానికి రాక



**కోయిల్ కొండ సూర్య న్యూస్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఎంబీసీ మైదానంలో సోమవారం జరిగే సమావేశానికి ఉదయం 10 గంటలకు వస్తున్న ట్లు నారాయణపేట జిల్లా భీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రవీందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు , ఉపసర్పంచ్ లకు ఓడిన సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఈ సమావేశానికి కోయిలకొండ మండలంలోని ప్రతి గ్రామం నుండి 30 బైకులు మీద ర్యాలీగా మహబూబ్ నగర్‌లో ఎస్వీఎస్ హాస్పిటల్ పక్కన--పిస్తా హౌస్ దగ్గర కు రావాలని తెలియజేశారు. అదేవిధంగా మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ బచ్చి రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోదీపురం రవి, మల్లయ్య యాదవ్, పాల్గొన్నారు.

## గ్రామ దేవతల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.మేఘా రెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి పట్టణం నాగవరంలో ఉన్న కోట మైసమ్మ భూలక్ష్మి మాత ఆలయంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాజీ కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ కౌన్సీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలుకీర్తించారు. ఆమహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతో షంగా ఉందని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్క రించుకుని ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజా వాణి హాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఓబన్న జయంతి కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రప టానికి సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ జిల్లా వడ్డెర సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భం గా వక్తలు మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకులను గడగడ లాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు ఆంగ్లేయులకు వ్యతి రేకంగా ఉయ్యాలవాడ నర సింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమై న నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర మంజలి దత్తు, ప్రధాన కార్య దర్శి వేముల గంగాధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎర్ర మంజలి సత్యమ్మ, జిల్లా కోశాధికారి కంసాన్ పల్లి కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు పి. వెంకట్ రాములు, ఉపా ధ్యక్షులు వెంకట రాములు, పెద్ద వెంకటయ్య,బాల్ రాజ్ ,రాజమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి ఎల్లప్ప, కార్యదర్శు లు నవీన్,మల్లికార్జున,తిరు పతయ్య, మాసనమ్మ, సలహా సంఘం సభ్యులు లక్ష్మయ్య, బాల రామ్, ఆయా సంఘాల ప్రతిని ధులు, వార్డెన్ మంజుల, సంక్షేమ శాఖ కార్యాలయ ఉద్యోగులు శివ, నరేష్, అజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట, కోడి పందాలు ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు : మక్తల్ సీఐ, రామ్ లాల్



**మక్తల్ సూర్య న్యూస్** మక్తల్ సర్కిల్ పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు మక్తల్ సీఐ రామ్ లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతనుతప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు.అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు మక్తల్ ఉట్కూరు మాగనూరు కృష్ణ సర్కిల్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రి--పగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్--100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు.శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ధరూర్ సూర్యన్యూస్:** మండల పరిధిలోని ఉప్పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013 - 14వ సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2013 - 14వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న 80 మందికి పైగా పూర్వ విద్యార్థులు 13 సంవత్సరాల తర్వాత తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని అప్పటి జిహెచ్ఎం. ప్రస్తుత మల్దకల్ మండల విద్యాధికారి జి.సురేష్ ముఖ్య అతిథిగా హాజరై సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వపు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నాటి రోజులను గుర్తు చేసుకుంటూ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు దివంగత మిత్రులకు ఘన నివాళి అర్పించి, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులకు శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు లోకమ్మ, సుజాత,జి.సురేష్, శాంతన్న, సి.భాస్కర్, ఇంద్రసేన గౌడ్, వీరేష్, లక్ష్మీనారాయణ,కిరణ్, ఇస్మాయిల్ మరియు పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

### - పదఆరు వాహనాలపై కేసులు నమోదు : యస్ ఐ రేవతి



**మక్తల్ సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ఎస్సై రేవతి ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి నెంబర్ ప్లేట్ లేని పదఆరు వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రేవతి మాట్లాడుతూ,వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల అవి దొంగతనాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉండటమే కాకుండా, ఇతర నేరాలకు ఉపయోగించే ప్రమాదం కూడా ఉన్నట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ఇది రోడ్డు భద్రతకూ, ప్రజా భద్రతకూ ముప్పుగా మారుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా నిబంధనలకు అనుగుణంగా నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులందరూ పోలీసులకు సహకరించి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై రేవతి కోరారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారం



**గండీడ్ మేజర్ న్యూస్:** వెన్నచేడ్ గ్రామంలో 9వ వార్డులో ఉన్న వాటర్ ట్యాంక్ కు పైపులైన్ లీకేజీ తో మిషన్ భగీరథ వాటర్ రాకపోవడంతో కాలనీవాసులు త్రాగునీటి సమస్య ఎదుర్కోవడంతో గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య వెంటనే స్పందించి సొంత నిధులతో ఖాళీగా ఉన్న చేతి పంపును తొలగించి సింగిల్ ఫేస్ మోటర్‌ను ఏర్పాటుచేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. ఎనిమిదో వార్డులో ఉన్న చేతి పంపును మరమ్మతులు చేసి త్రాగునీటి కష్టాలను తీర్చారు. అడిగిన వెంబడే త్రాగునీటి సమస్యను పరిష్కరించిన గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్యను కాలనీవాసులు అభినందించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య మాట్లాడుతూ ప్రజలు త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ పెద్దలు అందరూ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రాల చెన్నయ్య, వార్డు మెంబర్ మేకల సాయిలు, గడ్డమీద చిన్న మల్కయ్య, పుల్లగారి వెంకటయ్య, మన్సూర్, ఆశన్న, రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**చారకొండ,సూర్య న్యూస్:** మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర విద్యకమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, ఈ కార్యక్రమంలో చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమ్మి కింది బలరాం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ చారకొండ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు చారగొండ మల్లేష్, డాక్టర్ సత్యం, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మహారాజ్, వార్డు మెంబర్ నందిని, గోరేటి శివ, క్రీడాకారులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు

## తొలితరం స్వాతంత్ర యోధుడు ఓబన్న



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** తొలితరం స్వాతంత్ర సమర యోధుడు ఓబనాని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో వడ్డే ఓబన్న 249వ జయంతి సందర్భంగా గాంధీ చౌక్ నందు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వక్తలు మాట్లాడుతూ ఆనాట ి కాలంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ముఖ్యసేనాధిపతిగా ఉండి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు వడ్డెర కులానికి చెందిన ఓబన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆర్ పరమేష్ గాడి కృష్ణమూర్తి బంగారు శ్రీనివాసులు రవికుమార్ యాదవ్ ఎస్.టి.డి శ్రీనివాసులు పుట్నాల రమేష్ ఆత్మకూరు వడ్డెర సంఘం అధ్యక్షులు వెంకటన్న, వడ్డెర సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** వడ్డే ఓబన్న జయంతి పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో పద్మావతి కాలనీ లో" వడ్డే ఓబన్న "విగ్రహానికి పూలమాలలు వేసి వారి జయంతిని ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఇందిర, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప పోరాట యోధుడు వడ్డే ఓబన్న



**నవాబుపేట్ సూర్య న్యూస్:** భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో,బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు వడ్డే ఓబన్న అని వడ్డెర నాయకులు పేర్కొన్నారు.ఆదివారం మండల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో,వడ్డే ఓబన్న 219వ,జయంతి వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఓబన్న చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ హరలింగం, నవాబుపేట సర్పంచ్ గీతారాణి, మాజీ ఏఎంసీ చైర్మన్ నరసింహ చారి,గ్రామ ఉపసర్పంచ్అజహార్ అలీ, వాసు యాదవ్,విడగొట్టి నరేష్,ఇరగదిండ్ల వెంకటేష్,విడగొట్టి నరసింహులు,సంపంగి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న 219వ జయంతి వేడుకలు



**ధరూర్ సూర్య న్యూస్** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న 219వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జరిగినది. స్వాతంత్ర్యం సాధించే సమయంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడిగా ఉండి సమరయోధులు వడ్డెర ఓబన్న కూడా పోరాటం చేసి తమ ప్రాణాలను అర్పించారని కొనియాడారు. భవిష్యత్తులో రాజకీయపరంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు వడ్డెర ఓబన్న ఆశయాలను కొనసాగిద్దాం. ఈ కార్యక్రమంలో కురువ కిష్టన్న,వడ్డెర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి

**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన దూ రెడ్డి బాల్ రెడ్డి ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ కాలనీకి చెందిన ఆర్కల కర్రెన్న మృతిచెందడంతో సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాసయ్య, వార్డు మెంబర్లు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని కరపత్రాలు పంపిణి - ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంక్రాంతి పండగను దృష్టిలో ఉంచుకుని పట్టణ కేంద్రంలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విస్తృతంగా కాలనీల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ కరపత్రాలు ముద్రించి కాలనీలలో ప్రజలకు దొంగతనాల పట్ల అవగాహన కల్పించి కరపత్రాలు పంచడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా పిల్లలకు సెలవులు ఉండటంతో పాటు పండగకు చాలామంది ప్రజలు తమ స్వగ్రామాలకు, విహారయాత్రలకు వెళ్లే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు, తమ విలువైన వస్తువులు బంగారం వెండి, నగదు ఇంట్లో ఉంచరాదని మీకు దగ్గర్లోని నమ్మకమైన బ్యాంకులు లాకర్లు దాచుకోవాలని లేదా వెంట తీసుకువెళ్లాలని ఎస్ఐ సూచించారు.

**చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు:** చైనా మాంజా ద్వారా గాలిపటాలు ఎగరేస్తే చాలామందికి గొంతు, చేతులు కట్ అయ్యే అవకాశం ఉన్నందున అలాగే జంతువులు తగిలి జంతువులు చనిపోయే ప్రమాదం ఉన్నందున చైనా మంజను గాలిపటాలు అమ్మే షాపులను తనిఖీ నిర్వహించి షాపుల యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని ప్రజలకు భద్రతా సూచనలు అంద చేశారు.

## 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి : టి చిరంజీవులు బిసిఐఎఫ్ చైర్మన్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఆదివారం పాలమూరు సామాజిక న్యాయసభలో బీసీఐఎఫ్ చైర్మన్ టి చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్ హాజరై మాట్లాడుతూ ,జీవోలతో ఏమీ కాదని మొదటి నుంచి చెప్పిన ఏకైక బీసీ ఉద్యమ సంస్థ బీసీ ఐఎఫ్ అని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ 17.7% మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొని బీసీలను నయవంచన చేసిందని బిసిఐఎఫ్ అందించిన చైతన్యంతో పుస్తకాల సమాచారంతో ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ సహకారంతో 84% సర్పంచ్ స్థానాలు గెలిచి బిసి బహుజన ఉద్యమ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయనం లిఖించిందని పాలమూరు సామాజిక న్యాయ సభ స్ఫూర్తితో 2029లో బహుజన శక్తిగా మారుద్దామని పేర్కొన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారధన్ మహారాజు మాట్లాడుతూ ,బీసీ ఎస్సీ ఎస్టీలు తమ పూర్వికులు అయిన సర్వాయి పాపన్న పండుగ సాయన్న లాంటి మహనీయులను త్యాగాన్ని అర్థం చేసుకున్నప్పుడే మాత్రమే భోజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.పాలమూరు సామాజిక న్యాయ సభ ఏకగ్రీవంగా పలు తీర్మానాలు ఆమోదించింది . పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు తగినన్ని నిధులు ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. ప్రాజెక్టుల కింద రిజర్వాయర్లు పూర్తయిన దాని కింద కాలువలు పూర్తికాలేదు పూర్తి చేయాలి. నిర్వాసితులకు తగిన పరిహారం అందించలేదు, నిర్వాసితులకు పరిహారం అందించాలి ప్రాజెక్టు కింద సాగుకు ఎంత భూమి ఉందో ఆ భూమికి అంతా నీరు అందేలా తగు చర్యలు తీసుకోవాలి. జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో 42 శాత రిజర్వేషన్లను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లోకి పోవాలి. విద్యా ఉద్యోగాల్లో 42% బిల్లును రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి చిరంజీవి ,విశారదన్ మహరాజ్ ,సంగం సూర్యారావు ,బాలరాజ్ గౌడ్, అవ్వరు వేణు కుమార్, చేన్న శ్రీకాంత్, ఎర్ర మాధవ్ వెంకన్న, కర్నాటి మనోహర్, వి వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, ఎలికట్టే విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మహబూబ్నగర్ జిల్లా నుంచి వి శ్రీనివాస్ గౌడ్, సంజు ముదిరాజ్, ఆనంద్ గౌడ్, వీర బ్రహ్మచారి, బెక్కరి జనార్ధన్, లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, విజయ్ కుమార్, జుర్రు నారాయణ యాదవ్, మోడాల శ్రీనివాస్ సాగర్, సారంగి లక్ష్మీకాంత్, థయప్ప, వెంకన్న నర్సయ్య యాదవ్, కోరుమని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ఆజాద్, హనుమాన్ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ పిపిఎల్ 16 క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం చౌడేశ్వరి జాతర సందర్భంగా యువకులు క్రికెట్ క్రీడాకారులు ఎంతో ఉత్సవంగా ఉల్లాసంగా క్రీడలలో పాల్గొంటారని అన్నారు.క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరు గుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలి చేందుకు కృషి చేయాలన్నారు.ఈ క్రీడలకు మొదటి బహుమతి 50 వేలు, రెండవ బహుమతి. 30వేలు,మూడవ బహుమతి 20 వేల రూపాయలు క్రీడలో గెలుపొందిన వారికి కప్పులు అందజేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి . మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, సాయినాథ్ మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ కర్రే స్వామి ,మార్కెట్ మాజీ చైర్మన్ శ్యామల ,సాయి రెడ్డి , శేఖర్ గౌడ్, వేణుమన్యం, చిన్న ఎల్లారెడ్డి, మేకల ఎల్లయ్య ,మజీద్ , విశ్వరూపం, సహదేవుడు మధు రవీందర్, యాదవ్ మూర్తి, సాయి నిఖిల్ గౌడ్ వసంత్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల 'డే కేర్ణ సెంటర్ ను ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి : జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం

**పాలమూరు సూర్య న్యూస్:** వృద్ధులు, వయో వృద్ధుల సంక్షేమానికి మహబూబ్ నగర్ మెట్టుగడ్డ లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'డే కేర్ సెంటర్ ప్రణామ్మను సోమవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి వర్చ్యువల్ గా ప్రారంభించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంటరిగా ఉన్న వృద్ధుల కోసం పగటిపూట సంరక్షణ అందించేందుకు ఏర్పాటు చేసినవే వృద్ధుల 'డే కేర్ సెంటర్ణలు అని, ఈ సెంటర్లు వృద్ధులకు సామాజికంగా ఆరోగ్యంగా ఉండేందుకు, వారి జీవన నాణ్యతను మెరుగు పరుస్తుందన్నారు. ఇట్టి వర్చువల్ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు, వృద్ధులు, వయో వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి



**చిన్నచింతకుంట. సూర్యన్యూస్:** సంక్రాంతి పండుగ వేళలో చైనా మంజ దారంతో ఉన్న గాలిపటాలు దుకాణదారులు విక్రయించవద్దని ఒకవేళ ఎవ్వరు కూడా అటువంటి గాలిపటాలు ఎగరవేయకూడదని చిన్న చింతకుంట ఎస్సై కృష్ణఓబుల్ రెడ్డి తెలిపారు గ్రామాలలో గాలిపటాలు ఎగరవేయడంతో పక్షులకు మనుషులకు గాలిపటాలకు ఉన్న దారంతో పక్షుల కాళ్లకు మనుషుల గొంతుకు మరియు విద్యుత్ తీగలకు చుట్టుకొని ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి ఇలాంటి చైనా మాజా ని వాడకూడదని అన్నారు.ఎలాంటి అల్లర్లు చేయకుండా సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు.అలాగే పండుగ సందర్భంగా,ఊరు వెళ్లేవారు ఇంటికి తాళంవేసి నగలను,డబ్బులను,మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలి. చైనా మాజా లాంటివి ఎవరైనా అమ్మితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు

## ఘనంగా వీపిఎల్ 12 ప్రారంభం



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్;** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం విపిఎల్ 12ను గ్రామ నూతన సర్పంచ్ భారతీ ఎల్ల గౌడ్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకి ఐక్యమత్యాన్ని పెంచుతాయని అన్నారు. క్రీడల వలన శారీరక ధృఢత్వం మానసిక ఉల్లాసం ఏర్పడతాయని ఆయన అన్నారు. నేటి యువత మద్యానికి బానిస కాకుండా తల్లిదండ్రుల ఆశయ సాధనకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. పండుగల ప్రత్యేక రోజులను పురస్కరించుకొని క్రీడలు నిర్వహించడం శుభపరిణామ మని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య దాతలుగా సర్పంచ్ భారతి ఎల్ల గౌడ్, మురళి నాయుడు, పి ఏ సి ఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు, వీరపాగ రాము పలువురు ముందుకు రావడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచు సుర గౌని భారతి ఎల్లా గౌడ్,ఉపసర్పంచ్ ఈ సామేలు, విజయ్ కుమార్, కొండన్నగారి వెంకటయ్య,శివ నారాయణ,గుర్రం గడ్డ ఆంజనేయులు, శంకర్, దశరథ క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నేడు పాలమూరుకు కేటీఆర్ రాక

### - సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రులు



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల తారక రామారావు పర్యటన నేపథ్యంలో సభ ఏర్పాట్లను మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి పరిశీలించారు. ఉదయం ఏనుగొండ నుంచి ఎంబీసీ గ్రౌండ్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందని అన్నారు. అనంతరం మైదానంలో నిర్వహించే సభలో కేటీఆర్ పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తారని చెప్పారు. భారత రాష్ట్ర సమితి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కెసి నర్సింహులు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి వేడుకలు

### - ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**సూర్య, వనపర్తిప్రతినిధి:** స్వాతంత్ర సమరయోధుడు,తెల్ల విప్లవాన్ని ప్రారంభించి హరిత విప్లవానికి శ్రీకారం చుట్టిన నిరాడంబరడైన నాయకుడులాల్ బహుదూర్శాస్త్రి అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాటం బరుడైన లాల్ బహుదూర్ శాస్త్రి స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని ఎన్నో మార్లు జైలు శిక్షను అనుభవించారని గుర్తు చేశారు.ఇండో పాకిస్తాన్ యుద్ధ సమయంలో జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ఇటు రైతుల్లో అడ్డు సైన్యంలోనూ స్ఫూర్తినిచ్చిన వ్యక్తి మనకందరికీ ఆదర్శ అవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, తిరుపతయ్య గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, పట్టణ మాజీ కౌన్సిలర్లు. విభూది నారాయణ, పరశురాం, షేక్ షఫి, కాంగ్రెస్ పార్టీ నాయకులు. నందిమల్ల చంద్రమౌళి, కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డిసీసీ అధ్యక్షులుగా ప్రశాంత్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియామ కం అయిన కె. ప్రశాంత్ కుమా ర్ రెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1.00 గంటలకు స్థానికమెట్రో ఫంక్షన్ హాల్ లో జరిగే ప్రమాణ స్వీకార కార్య క్రమానికి ముఖ్య అతితు లుగా రాష్ట్ర మంత్రి వాకి టి.శ్రీహరి,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, నియోజకవర్గ ఇంచార్జీలు ఏనుముల తిరుపతి రెడ్డి, కుంభం. శివకుమార్ రెడ్డి లతో పాటు ఉమ్మడి జిల్లా డిసీసీ అధ్యక్షులు, గ్రంథలయా చేర్మెన్లు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్ర మానికి జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలఅధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అందరు కూడా పెద్ద హాజరై దిగ్వి జయం చేయాలని కోరారు

## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు గోపాల్పేట విద్యార్థి



**గోపాలపేట సూర్య :** జాతీయస్థాయి అండర్ 17 ఫుట్బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్పేట విద్యార్థి ప్రశాంత్ ఎంపికైనట్లు ఫిజికల్ టీచర్ సురేందర్ రెడ్డి తెలిపారు జనవరి 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు డిసెంబర్ 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు నల్గొండ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు విద్యార్థి ఎంపిక కావడం పట్ల హెచ్ఎం రంగస్వామి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు

# నిత్యం ప్రజాసేవలో ఉన్నవాళ్లకు ప్రాముఖ్యత

### - కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక : మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

### - ప్రజల్లో మంచి పేరున్న అభ్యర్థులకు అవకాశం ఇద్దాం : మాజి ఎంపీ.రావుల



**సూర్య, వనపర్తిప్రతినిధి:** నిత్యం ప్రజాసేవలో ఉన్నవాళ్లకు ప్రాముఖ్యత ఉంటుందని.. కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక ఉంటుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మనం చేపట్టిన రోడ్ల విస్తరణ, పార్కుల సుందరీకరణ, చెరువుల దురస్తుతో ఏర్పాటు...ట్యాంక్ బండ్లు, జిల్లా కలెక్టరేట్, మాత శిశు సంక్షేమ కేంద్రం, సుందరమైన అంతర్గత సిసి రోడ్లు, నిత్యం మంచినీటి సరఫరా, టౌన్ హాల్, సమీకృత మార్కెట్, తదితర పనుల గురించి ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని నాయకులకు పిలుపునిచ్చారు.రెండేండ్ల కాంగ్రెస్ పాలన





విధ్వంసాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఆశావాహులుఎందరున్నా కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని.. ఐకమత్యంతో పని చేసి మున్సిపల్ ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేసి పార్టీ ప్రతిష్ఠ పెంచాలని అన్నారు.

**ప్రజల్లో మంచి పేరున్న అభ్యర్థులకు అవకాశం ఇద్దాం : మాజీ ఎంపి.రావుల**

ప్రజల్లో మంచితనం, సేవాభావం కలిగిన వాళ్లకు అభ్యర్థులుగా అవకాశం ఇద్దామని..అవకాశం రాని నాయకులకు భవిష్యత్లో పార్టీ గుర్తిస్తుందని మాజీ ఎంపి,బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.రావుల చంద్ర శేఖర్ రెడ్డి సూచించారు. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం విఫలమైందని,ఆరు గ్యారంటీలు, 420హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు .నిరంజన్ రెడ్డి పట్టణాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని.మన అభివృద్ధి మనల్ని గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మీడియా కన్వీనర్.అశోక్, కురుమూర్తి యాదవ్, గంధం బాలపీరు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బలమైన బూతులు బలమైన పార్టీని స్థాపిస్తాయి

### - కళ్యాణ్ నాయక్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** బలమైన బూతులు ఉంటే బలమైన పార్టీని స్థాపిస్తాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్ అన్నారు. ఆదివారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ,ప్రతిబూతులో బలమైన నాయకత్వం కలిగిఉండి ఓటరు జాబితాను సమీక్షిస్తూ సమావేశాలు నిర్వహిస్తుండాలని అప్పుడే బలమైన బూతు నిర్మాణం జరుగుతుందని దానివల్ల బలమైన పార్టీ స్థాపన జరుగుతుందని సూచించారు. తెలంగాణలోని 3595 5 బూతుల సంస్థాగత నిర్మాణం జరగబోతుందని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త సమయం ఇచ్చి పని చేయాలని అన్నారు. ఈనెల 11 నుంచి 18 వరకు మండల స్థాయి బూతు నిర్మాణ అభియాన్ కార్యక్రమాలు ఉంటాయని, జనవరి 20 నుంచి ఫిబ్రవరి 11 వరకు బూత్ కమిటీల ఏర్పాటు చేయాలన్నారు. తరువాత జనవరి 25నుండి ఫిబ్రవరి 5 వరకు బూతు సమీక్ష చేపట్టాలన్నారు. ఏప్రిల్ 1 నుంచి 6 వరకు కమల్ ఉత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిలి గారి రమేష్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ, నాగేశ్వర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు జయశ్రీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అచుగట్ల అంజయ్య నాయకులు గట్టు మల్లేష్, దోమ లక్ష్మీనారాయణ, శ్రీశైలం యాదవ్ ,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న స్నేహ కంపెనీ యండి రామ్ రెడ్డి దంపతులు



**చిన్నచింతకుంట. సూర్యన్యూస్** మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం లోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో ఆదివారం స్నేహ కంపెనీ ఎండి రామ్ రెడ్డి దంపతులతో కలిసి ఆదివారం స్వామివారి దర్శించుకున్నారు వారికి దేవస్థానం అర్చక బృందం ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సన్మానించినారు స్నేహ కంపెనీ యండి రామ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అభివృద్ధికి తమ వంతు సహాయం చేసేందుకు మేం ఎప్పుడైనా సిద్ధంగా ఉన్నామని వారు హామీ ఇచ్చినారు పాల్గొన్నవారు ఆలయ అర్చకులు వెంకటయ్య సత్యనారాయణ పాలకమండలి సభ్యులు భాస్కరాచారి కమలాకర్ఆలయసిబ్బంది పాల్గొన్నారులి



విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్గల్, ఖిల్లఘణపురం
నాగర్కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757